నెమ్మదిగా సంభవించేది.. వేగంగా విస్తరించే వైపరీత్యం?

ఏటా ప్రకృతి కలిగించే విపత్తుల వల్ల ధన, ప్రాణ నష్టం జరుగుతుంది. వరదలు, తుఫాన్లు, టోర్నడోలు, కరవు వంటివి మానవాళికి తీరని నష్టాలను మిగులుస్తున్నాయి. వీటితో పాటు అణు విపత్తులు, రసాయనిక, జీవ సంబంధ తదితర వైపరీత్యాల గురించి తెలుసుకుందాం..

కొండచరియలు విరగడం

- మొత్తం దేశ భూభాగంలో 15 శాతం భూభాగం భూపాతాల దృర్బలత్వం కింద ఉంది.
- దేశంలో భూపాతాల దుర్బలత్వం ఎక్కువగా గల ప్రాంతం– హిమాలయ పర్వత ప్రాంతాలు
- భారతదేశంలో 'జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా 2004, జనవరి 29 నుంచి దేశంలో భూపాత విపత్తులకు సంబంధించి 'నోడల్ ఏజెన్సీ'గా పని చేస్తుంది.

దేశంలో భూపాత ప్రభావిత ప్రాంతాలు

1. హిమాలయ పర్వత ప్రాంతాలు
2. ఈశాన్య రాష్ట్రాల్లోని కొండ ప్రాంతాలు
3. పశ్చిమ కనుమలు
4. వింధ్య పర్వతాలు 5. నీలగిరులు

వరదలు

- వరద నెమ్మదిగా సంభవించే వైపరీత్యం, వేగంగా విస్తరించే వైపరీత్యం
- భారతదేశ భూభాగంలో 12 శాతం భూభాగం వరద ప్రభావిత ప్రాంతంలో ఉంది
- దేశంలో మొదటిసారి స్వాతంత్ర్యానంతరం 1954లో జాతీయ వరద నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- వరద ముందస్తు హెచ్చరిక కేంద్రాన్ని న్యూఢిల్లీలో 1958లో ఏర్పాటు చేశారు.
- భారత ప్రభుత్వం వరద నిర్వహణ కార్యక్రమాన్ని 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రవేశపెట్టడం జరిగింది.

వరదల వైపరీత్య మ్యాపులు

- వరద వైపరీత్య మ్యాపులను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా రూపొందిస్తుంది.
- ఆ మ్యాపులో నిషేధిత ఆంక్షలతో, హెచ్చరికలతో కూడిన, వరద రహిత మండలాలను సూచిస్తుంది.
- వరదలకు సంబంధించిన అంశాలపై జరిపిన అధ్యయనాలను కేంద్ర జల సంఘం, జల వనరుల అభివృద్ధి ప్రాజెక్టు అథారిటీ, పట్టణ గ్రామీణ అథారిటీలు, పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ, వ్యవసాయ మంత్రిత్వ శాఖలు వినియోగించుకుంటున్నాయి.
- ప్రపంచంలో అత్యధిక వరద ముప్పును ఎదుర్కొంటున్న దేశాల్లో భారతదేశం ఒకటి. దేశంలో వరదలకు రుతు పవనాలు అధిక పూడిక కలిగిన నదులు, వాలైన ఎక్కువగా కోసుకుపోయిన హిమాలయ పర్వతశ్రేణుల వంటివి కారణమవుతున్నాయి. భారతదేశ భూభాగంలో సుమారు 12 శాతం (140 మిలియన్ హెక్టార్లు) వరద ముంపు కలిగి ఉంది. దేశంలో మొత్తం మీద 39 జిల్లాలను తీవ్ర వరద ముప్పు ఉన్న జిల్లాలుగా గుర్తించారు. గంగ, బ్రహ్మపుత్ర నదులు అత్యధిక వరదలకు కారణమవుతున్నాయి. దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ మాసం వరకు నైరుతి రుతు పవనాలు కాలం వరదలకు ప్రధాన రుతువుగా ఉంటుంది.

కరవు

- కరవు నెమ్మదిగా విస్తరించే వైపరీత్యం.
- దేశ భూభాగంలో 68 శాతం భూభాగం దుర్భిక్ష ప్రభావిత ప్రాంతంలో ఉంది.
- భారత వాతావరణ పరిశోధనా శాఖ అంచనాల ప్రకారం ఏదైనా భౌగోళిక ప్రాంతంలో సంభవించే వార్షిక సగటు వర్షపాతంలో తగ్గుదల 50 శాతం కంటే ఎక్కువ ఉన్నట్లయితే దాన్ని తీవ్ర కరవుగా పేర్కొంటారు.
- వ్యవసాయ సంబంధిత దుర్భిక్షం అంటే నేలలో ఏర్పడే తేమ కొరత.
- దేశంలో డార్క్ జోన్‌గా ప్రకటించిన ప్రాంతం– రాజస్థాన్‌లోని సరిస్కా పార్క్. డార్క్‌జోన్ అంటే ఏదైనా ప్రాంతంలో 50 శాతంపైగా భూగర్భ జల వనరులను పైకి తోడేసినట్లయితే ఆ ప్రాంతంలో నీరు భూమిలోకి ఇంకిపోయే సామర్థ్యం తగ్గుతుంది. ఇలాంటి ప్రాంతాలను డార్క్‌జోన్స్‌గా ప్రకటిస్తారు.
- దేశంలో భారత జాతీయ వ్యవసాయ కమిషన్ '3' రకాలైన కరవులు పేర్కొనడం జరిగింది. అవి..

1. వాతావరణ కరవు– ఏదైనా ఒక ప్రాంతంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం కురవడం (10 శాతం కంటే ఎక్కువ)
2. వ్యవసాయ కరవు– గాలిలో తగినంత తేమ, తగినంత వర్షపాతం లేకపోవడం ద్వారా పంటల పెరుగుదల తగ్గిపోవడం, దిగుబడి తగ్గిపోవడాన్ని వ్యవసాయ కరవు అంటారు.
3. నీటి కరవు– భూమిలో తగినన్ని నీటి నిల్వలు లేకపోవడం, సాధారణ వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటాన్ని నీటి కరవు అంటారు.

భారత వాతావరణ శాఖ 5 రకాలైన కరవు పరిస్థితులను గుర్తించింది. అవి

కరవు వారం : సాధారణ వర్షపాతం కంటే 50 శాతం తక్కువగా ఆ వారంలో వర్షం కురిస్తే దాన్ని కరవు వారం అంటారు

వ్యవసాయ కరవు: జూన్ మధ్య నెల నుంచి సెప్టెంబర్ వరకు వరుసగా నాలుగు వారాలను వర్షాలను లెక్కించి ప్రకటించడాన్ని వ్యవసాయ కరవు అంటారు.

రుతు కరవు: రుతువుల్లో కురిసే సాధారణ వర్షపాతం కంటే తక్కువ కురవడాన్ని రుతు సంబంధ కరవు అంటారు.

కరవు సంవత్సరం: ఒక సంవత్సరంలో సాధారణ వర్షపాతం కంటే 20 శాతం వర్ష పాతం తక్కువగా కురవటాన్ని కరవు సంవత్సరం అంటారు.

కరవు మెట్ట ప్రాంతాల అభివృద్ధికి ఏర్పాటు చేసిన పరిశోధన సంస్థలు

1. కేంద్ర శుష్కప్రాంత పరిశోధన సంస్థ
2. జాతీయ ఉప శుష్క అయన రేఖ ప్రాంత పంటల పరిశోధన సంస్థ
3. మెట్ట ప్రాంతాల అభివృద్ధి కోసం సమన్వయ సహకార పరిశోధనా సంస్థ
4. భారతీయ గడ్డి భూముల, పశుగ్రాస పరిశోధనా సంస్థ

పై సంస్థలు మెట్ట ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నాయి.

తుఫాన్లు

- సైక్లోన్ అనే పదం సైక్లాస్ అనే గ్రీకు పదం నుంచి ఏర్పడింది. ఈ పదానికి అర్థం 'చుట్టలు చుట్టుకుని ఉన్న పాము'
- ఉత్తరార్ధ గోళంలోని చక్రవాతాలు గాలులు సవ్య దిశలో, దక్షిణార్ధ గోళంలోని గాలులు అపసవ్య దిశలో తిరుగుతాయి
- ప్రపంచంలో ఇప్పటివరకు కొనసాగిన సుదీర్ఘమైన తుఫాను 'ట్రైఫూన్ జాన్'. ఇది 1994, ఆగస్టు 11 నుంచి సెప్టెంబర్ 11 వరకు వాయవ్య పసిఫిక్‌లో కొనసాగింది.
- హిందూ మహాసముద్రంలో తుఫానులకు ప్రత్యేక పేర్లు పెట్టే సంప్రదాయం రెండో ప్రపంచ యుద్ధ కాలం నుంచి ప్రారంభించారు.
- దేశంలో తుఫానులకు పేర్లు పెట్టడాన్ని భారత వాతావరణ విభాగం చేపడుతుంది.

తుఫాన్లు– కేటగిరీలు

కేటగిరీ	గాలి వేగం	విధ్వంసం
1	120–150 కి.మీ/గం	కనిష్ఠ
2	150–180 ,,	స్వల్పం
3	180–210 ,,	తీవ్రం
4	210–250 ,,	అసాధారణం
5	250 ,,	ఉప ద్రవం

- చక్రవాత తుఫాన్లను గాలి వేగం ఆధారంగా ఐదు భిన్న కేటగిరీలుగా వర్గీకరిస్తారు. అవి సృష్టించే విధ్వంసం ఆధారంగా కూడా తుఫాన్లను ఐదు రకాలుగా విభజిస్తారు.

తుఫాను హెచ్చరికలను 4 దశల్లో వెలువరిస్తారు.

మొదటి దశ: సముద్రంలో తుఫాన్ ఏర్పడే పరిస్థితి ఉన్నప్పటి నుంచి 'ప్రీ సైక్లోన్ వాచ్ దశ మొదలవుతుంది.

రెండో దశ: సైక్లోనింగ్ అలర్ట్‌గా వ్యవహరిస్తారు. తీరం వెంబడి ప్రతికూల ప్రభావం మొదలవుతుందని భావించిన 48 గంటల ముందు దీన్ని వెలువరిస్తారు.

మూడో దశ: తుఫాను రాబోయే 24 గంటల్లో తీరాన్ని తాకుతుందని భావించినప్పుడు తుఫాన్ వార్నింగ్‌ని వెలువరించడం జరుగుతుంది. తరువాత నుంచి సమాచారం ప్రతి గంటకు ప్రసారమవుతుంది.

నాలుగో దశ: తుఫాను తీరాన్ని తాకబోయే దశ రాబోయే 12 గంటల్లో తుఫాన్ తీరాన్ని తాకుతుందని అంచనా వేసిన సమయం నుంచి ఈ హెచ్చరిక మొదలవుతుంది. భూమిపై గంటకు 60 కి.మీ వేగంతో గాలులు వీచే సమయం వరకు కూడా హెచ్చరికలు క్రమేపీ జారీ అవుతాయి.

టోర్నడోలు

- నేలకు మేఘాలు అనుసంధానమై ఉండి తీవ్ర వేగంతో సుడులు తిరిగే పెను సుడిగాలినే టోర్నడోగా పిలుస్తారు. టోర్నడోలు కచ్చితంగా నేల మీద నుంచి మేఘాల వరకు వ్యాపించి ఉంటాయి. 'టోర్నడో' పదం Tronada అనే స్పానిష్ భాష నుంచి ఉద్భవించింది. Tronada అంటే Thunderstorm అని అర్థం.
- టోర్నడోలు నేలపై, నీటిపై ఏర్పడుతూ ఉంటాయి. టోర్నడోలు ఎక్కువగా 76 మీటర్ల లోపు విస్తీర్ణంలో ఏర్పడి కొన్ని కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తాయి. కొన్ని బలమైన టోర్నడోలు 3.2 కి.మీ విస్తీర్ణంలో ఏర్పడి 100 కి.మీ కూడా ప్రయాణిస్తాయి. ఇవి ఎక్కువగా భూమధ్య రేఖకు సమీపంలోని ఉష్ణమండల ప్రాంతాల్లో ఏర్పడుతుంటాయి. అమెరికాలో ఎక్కువగా ఏప్రిల్–మే నెలలో ఏర్పడుతుంటాయి. అమెరికాలో ప్రతి సంవత్సరం 1300 టోర్నడోలు వస్తుండగా సగటుగా సంవత్సరానికి 60 మంది వరకు మరణిస్తున్నారు.

మానవ ఉత్పాదిత వైపరీత్యాలు

అణు విపత్తులు

- కేంద్రక విచ్ఛిత్తి/సంలీన చర్య ద్వారా రేడియేషన్ రూపంలో శక్తి విడుదలై ఆస్తి, ప్రాణ నష్టం జరిగి అది పర్యావరణానికి ముప్పుగా మారినట్లయితే దాన్ని అణు విపత్తుగా పేర్కొనవచ్చు.
- ఈ విపత్తులను హైడ్రోజన్ బాంబు & అణు బాంబుల ద్వారా సృష్టించవచ్చు.

ఉదా.. ఎ. 2011, మార్చి 11–జపాన్‌లో జరిగిన సునామీ కారణంగా పుకుషిమాదైచీ అణు విద్యుత్ కేంద్రంలో విడుదలైన రేడియేషన్ తీవ్రత ఆల్ఫాయ్ స్కేల్‌పై 5.0గా పేర్కొనవచ్చు.

బి. 1986, ఏప్రిల్ 26– చెర్నోబిల్ (ఉక్రెయిన్)లో జరిగిన అణు దుర్ఘటన. ఈ దుర్ఘటనలో అణు రియాక్టర్ పేలినప్పుడు విడుదలైన రేడియేషన్ తీవ్రత ఆల్ఫాయ్ స్కేల్‌పై 7.0గా సూచించబడింది.

సి. 1979–అమెరికాలోని త్రీమైల్ ఐలాండ్‌లో జరిగిన అణు దుర్ఘటన.

డి. 1945, ఆగస్టు 6– హిరోషిమా, 1945, ఆగస్టు 9న నాగసాకీలపై అణుదాడి.

రసాయనిక విపత్తులు

- పారిశ్రామిక కర్మాగారాల నుంచి విడుదలయ్యే విషపూరిత వాయువుల కారణంగా రసాయనిక దుర్ఘటనలు చాలా ప్రదేశాల్లో వ్యాప్తి చెందుతాయి. విషపూరిత వాయువులు పీల్చడం ద్వారా శ్వాస వ్యవస్థ దెబ్బతింటుంది. రసాయిన విపత్తులు పారిశ్రామిక కర్మాగారాల్లో దుర్ఘటనల వల్ల సంభవించవచ్చు. లేదా ఉగ్రవాదుల ద్వారా జన విధ్వంసం చేయబడి ఉండవచ్చు.

భోపాల్ గ్యాస్ దుర్ఘటన

- 1984, డిసెంబర్ 3న భోపాల్ యూనియన్ కార్బైడ్ పెస్టిసైడ్ కర్మాగారం నుంచి 45 టన్నుల విషపూరితమైన 'మిథైల్ ఐసోసైనేట్ గ్యాస్' భోపాల్ నగరమంతా వ్యాపించింది. సుమారు 3,593 మంది మరణించగా సుమారు 3,00,000 మంది ప్రజలు ప్రభావితులయ్యారు.

జీవ సంబంధ వైపరీత్యాలు

- జీవాయుధాలను పేదవాని న్యూక్లియర్ బాంబ్ గా పేర్కొంటారు. ఎందుకంటే వీటిని తయారు చేయడం, అమర్చడం కూడా సులభమే. ఎలాంటి యాంత్రిక వ్యవస్థ లేకుండానే ఇవి పనిచేస్తాయి. వీటి వల్ల చేలమంది చనిపోయే అవకాశం ఉంటుంది. జీవాయుధాల వల్ల కలిగే ప్రభావం నెమ్మదిగా ఉంటుంది.

ఆంత్రాక్స్

- ఆంత్రాక్స్ ఒక రకమైన చర్మ రంధ్రాలు, ఊపిరితిత్తుల వ్యాధులు కలిగించే అరుదైన చర్మ వ్యాధి. దీనివల్ల ఏర్పడిన రంధ్రాలు చాలా సంవత్సరాల వరకు అలాగే ఉంటాయి. ఇవి వ్యాధి సంక్రమించిన పశువుల నుంచి మానవులకు సంక్రమిస్తాయి. ప్రస్తుత కాలంలో తీవ్రవాదులు ఆంత్రాక్స్‌ను జీవ ఆయుధంగా వాడుతున్నారని తెలిసింది.

తొక్కిసలాట

- ప్రజల గుంపులో ఆకస్మిక రద్దీ వల్ల ఊపిరాడక, ఒకరినొకరు తొక్కుకోవడం వల్ల అనేక మంది గాయాలపాలవడం, మరణాలు సంభవించడం జరగడాన్ని తొక్కిసలాటగా పేర్కొంటారు.

రోడ్డు ప్రమాదాలు

- అధిక శాతం రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం, మద్యం తాగి వాహనం నడపడం, వాహనాలు సరైన స్థితిలో ఉండకపోవడం, వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయి.
- దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు.

రైలు ప్రమాదాలు

- విపత్తు నిర్వహణ చట్టం 2005 ఇచ్చిన నిర్వచనం ఆధారంగా రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే విపత్తును ఈ విధంగా నిర్వహించింది. 'రైల్వే విపత్తు' అంటే 'తీవ్ర స్వభావం కలిగి రైల్వేల పరిధిలో లేదా రైల్వే కార్యకలాపానికి వెలుపల ప్రకృతి లేదా మానవ కారక కారణాల వల్ల జరిగి, అనేక ప్రాణాలు పోవడానికి లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు తీవ్రంగా గాయపడటానికి / ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడానికి, పెద్ద ఎత్తున ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర, ప్రైవేటు సంస్థ సహాయం కోసం దారితీసే తీవ్రమైన రైలు ప్రమాదం.

జేబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్‌టీపీసీలో...

ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 250
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 28
- **వెబ్‌సైట్:** www.ntpc.co.in

పవర్‌గ్రిడ్‌లో...

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 26
- **పోస్టులు:** ఫీల్డ్ ఇంజినీర్
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, సివిల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 27
- **వెబ్‌సైట్:** www.powergrid.in

గెయిల్‌లో..

గెయిల్ (ఇండియా) లిమిటెడ్‌లో గేట్–2025 ద్వారా కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ
- **విభాగాలు:** కెమికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రికల్, మెకానికల్, బీఐఎస్
- **ఎంపిక:** గేట్–2025 స్కోర్ ద్వారా ఎంపిక చేస్తారు
- అర్హతలు, ఎంపిక, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **వెబ్‌సైట్:** https://gailonline.com

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, ఫిజిక్స్ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

వరంగల్‌లో తయారయ్యే కార్పెట్లను ఏమంటారు?

గ్రూప్స్ ప్రత్యేకం

తెలంగాణ ఉద్యమ చరిత్ర, సంస్కృతి

ఆగస్టు 27 తరువాయి

19. కింది వాటిలో జ్ఞానపీఠ్ అవార్డు వచ్చిన గ్రంథాలను గుర్తించండి.
ఎ. విశ్వంభర – సి. నారాయణ రెడ్డి
బి. పాకుడు రాళ్లు – రావూరి భరద్వాజ
సి. రామాయణ కల్పవృక్షం – విశ్వనాథ సత్యనారాయణ
డి. మహాప్రస్థానం – శ్రీశ్రీ
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) సి, డి, ఎ 4) పైవన్నీ సరైనవే

20. ఉస్మానియా, కాకతీయ విద్యార్థుల నాయకత్వంలో జరిగిన కింది ఉద్యమాలను కాలాను క్రమంలో తెలపండి.
ఎ. తెలంగాణ విద్యార్థి ఘర్షణ
బి. చలో అసెంబ్లీ
సి. తెలంగాణ విద్యార్థి మహాగర్జన
డి. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు నిర్వహించిన విద్యార్థుల పొలికేక
1) ఎ, బి, సి, డి 2) సి, డి, బి, ఎ
3) బి, ఎ, డి, సి 4) సి, బి, ఎ, డి

21. కింది వాటిని కాలానుక్రమంగా అమర్చండి.
ఎ. సకల జనుల సమ్మె
బి. మిలియన్ మార్చ్
సి. సాగర హారం
డి. సడక్ బంద్
1) ఎ, బి, డి, సి 2) బి, ఎ, సి, డి
3) ఎ, డి, సి, బి 4) బి, సి, డి, ఎ

22. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వ్యక్తులు, సంఘటన స్థలాలను జతపరచండి.
ఎ. శ్రీకాంతాచారి 1. కామారెడ్డి
బి. యాదిరెడ్డి 2. ఉస్మానియా క్యాంపస్
సి. వేణుగోపాల రెడ్డి 3. పార్లమెంట్ ముందు
డి. కానిస్టేబుల్ కృష్ణయ్య 4. ఎల్బీనగర్ చౌరస్తా
1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–2, బి–1, సి–4, డి–3
3) ఎ–3, బి–1, సి–4, డి–2
4) ఎ–1, బి–2, సి–3, డి–4

23. తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ఆందోళన కార్యక్రమాలు, వాటి తేదీలను జతపరచండి.
ఎ. మానవహారం 1. 2010, ఫిబ్రవరి 4
బి. కలెక్టరేట్ల ముట్టడి 2. 2011, జనవరి 10
సి. జైల్ భరో 3. 2011, ఫిబ్రవరి 5
డి. వంటా వార్పు 4. 2011, జూన్ 19
1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–3, బి–4, సి–1, డి–2
3) ఎ–1, బి–2, సి–3, డి–4
4) ఎ–2, బి–1, సి–4, డి–3

24. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
1) తెలుగు సినిమాలు ఎల్లప్పుడూ తెలంగాణ సంస్కృతిని అవహేళన చేశాయి
2) తెలంగాణ యాసను ఎక్కువగా హాస్య నటులకు, విలన్లకు వాడారు
3) నిజాం ప్రాంతం నుంచి తెలుగు సినిమాలు చాలా ఆదాయాన్ని ఆర్జించాయి
4) తెలుగు సినిమాలు అన్ని ప్రాంతాల విభిన్నతను సంస్కృతులను ప్రదర్శించాయి

25. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.
1) వీరనాట్యం – వైష్ణవుల దేవాలయాల్లో ప్రదర్శించే నృత్యం
2) జోగు వారి నృత్యం – శవయాత్రలో చేసే నృత్యం
3) గరగ నృత్యం – కుండ తలపై పెట్టుకుని చేసే నృత్యం
4) యక్షగానం – వీధి బాగోతం

26. ముస్లిం పండుగలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
ఎ. ఈద్ – ఉల్–ఫిత్ర్ 1. ప్రవక్త పుట్టిన రోజు
బి. ఈద్–ఉల్–అజ్ 2. జగ్ నే కి రాత్
సి. మిలాదున్ నబీ 3. రంజాన్
డి. షబేబరాత్ 4. బక్రీద్
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–2, బి–1, సి–4, డి–3
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–3, బి–4, సి–1, డి–2

27. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. పోచంపల్లిలో తయారయ్యే చీరలను ఇక్కత్ అంటారు
బి. వరంగల్‌లో తయారయ్యే కార్పెట్లను దుర్రీలు అంటారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

28. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.

ఎ. వేములవాడ శైవ క్షేత్రాన్ని దక్షిణ భారతకాశి అని పిలుస్తారు.
బి. సలేశ్వర శైవక్షేత్రాన్ని దక్షిణ భారత అమర్‌నాథ్ గా పిలుస్తారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

29. గిరిజన నృత్యాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
ఎ. రేలాట 1. చెంచులు
బి. కొమ్ము నృత్యం 2. గోండులు
సి. గుస్సాడి నృత్యం 3. కోయలు
డి. నెమలి నృత్యం 4. భద్రాచల మన్యంలోని గిరిజనులు
1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–3, బి–2, సి–1, డి–4
3) ఎ–2, బి–4, సి–1, డి–2
4) ఎ–1, బి–2, సి–3, డి–4

30. తెలంగాణలోని సంప్రదాయ నృత్యాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
ఎ. గంగిరెద్దులాట 1. పూజ గొల్లలు
బి. వీరనాట్యం 2. జంగాలు
సి. బీరన్న కథలు 3. కుర్మకులస్తులు
డి. బైండ్ల నృత్యం 4. దళితులు
1) ఎ–1, బి–4, సి–2, డి–3
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–2, బి–4, సి–3, డి–1
4) ఎ–4, బి–3, సి–2, డి–1

31. జతపరచండి.
ఎ. కురవి 1. వేంకటేశ్వర స్వామి ఆలయం
బి. మన్నెం కొండ 2. వీరభద్ర స్వామి ఆలయం
సి. ఐనవోలు 3. ఆంజనేయ స్వామి ఆలయం
డి. కొండగట్టు 4. మల్లికార్జున స్వామి ఆలయం
1) ఎ–2, బి–1, సి–4, డి–3
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–3, బి–4, సి–2, డి–1
4) ఎ–1, బి–2, సి–3, డి–4

32. తెలంగాణలోని జాతరలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
ఎ. ఏడుపాయల జాతర 1. నాగసానిపల్లి
బి. నాగోబా జాతర 2. దురాజ్‌పల్లి
సి. కేతకి సంగమేశ్వర జాతర 3. ఝరాసంగం
డి. గొల్లగట్టు జాతర 4. కేస్లాపూర్
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–3, బి–1, సి–2, డి–4
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–1, బి–4, సి–3, డి–2

33. తెలంగాణలోని హస్తకళ పరిశ్రమలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
ఎ. నఖషి (చిత్రలేఖనం) 1. కరీంనగర్
బి. ఫిలిగ్రీ 2. పెంబర్తి
సి. మెటల్ క్రాఫ్ట్ 3. చేర్యాల
డి. డోక్రా 4. ఆదిలాబాద్
1) ఎ–3, బి–1, సి–2, డి–4
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–2, బి–3, సి–4, డి–1
4) ఎ–1, బి–2, సి–3, డి–4

34. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. ఆవంచలో కల్యాణి చాళుక్యుల కాలం నాటి ఏకశిలా వినియకుడి విగ్రహం లభ్యమైంది
బి. గోవిందరావుపేట గ్రామంలో కళ్యాణి చాళుక్యుల కాలంనాటి వరాహ శిల్పం లభ్యమైంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండు కావు

35. కింది వాటిలో సరికానివి గుర్తించండి.
1. హుజూరాబాద్ – బిద్రి క్రాఫ్ట్
2. మెట్‌పల్లి – ఖాదీ చేనేత వస్త్రాలు
3. కోరుట్ల – సంప్రదాయ కాగితపు పరిశ్రమ
4. అంకాపూర్ – విత్తనాల పరిశ్రమ

36. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. నిజాం కాలేజీని ప్రారంభంలో హైదరాబాద్ కాలేజీ అనేవారు
బి. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌ను జాగీర్దార్ కళాశాల అనే పేరుతో ప్రారంభించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పై రెండూ కావు

37. కింది వాటిలో అనంతగిరి కొండలకు సంబంధించి సరికానిది గుర్తించండి.
1) ఇది మూసీ నది జన్మస్థలం
2) ఇక్కడ అనంతపద్మనాభస్వామి ఆలయం ఉంది
3) నిజాం కాలంలో ఇక్కడ టి.బి. శానటోరియం నిర్మించారు
4) ఇది ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలో ఉంది

38. కింది వాటిలో పోచారంనకు సంబంధించి సరికానిది గుర్తించండి.
1) ఇక్కడ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉంది
2) 7వ నిజాం కాలంలో ఇక్కడ రిజర్వాయర్ నిర్మించారు
3) మంజీర నదికి ఉపనది ఆలేరు నదిపై పోచారం రిజర్వాయర్ నిర్మించారు
4) ఇది ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో ఉంది

39. తెలంగాణలోని కోటలు, వాటికి సంబంధించి జిల్లాలను జతపరచండి.
ఎ. చంద్రగఢ్ కోట 1. సూర్యాపేట
బి. జాఫర్‌గఢ్ కోట 2. మెదక్
సి. పెద్దశంకరంపేట కోట 3. జనగామ
డి. ఉండ్రుగొండ కోట 4. వనపర్తి
1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–3, బి–4, సి–2, డి–1
3) ఎ–1, బి–2, సి–3, డి–4
4) ఎ–2, బి–3, సి–1, డి–4

40. కింది వాటిలో నింగరేజీ గనులకు సంబంధించి సరైనవి గుర్తించండి.
ఎ. వీటిని మొదట గోదావరిఖనిలో కనుగొన్నారు
బి. 1871లో వీటిని విలియం కింగ్ కనుగొన్నాడు
సి. కొత్తగూడెం దీని ప్రధాన స్థావరం
డి. 1920లో ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ స్థాపించారు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) బి, సి, డి

41. సంప్రదాయ బిద్రి హస్తకళలో ఉపయోగించే వస్తువులను గుర్తించండి.
1) నల్ల రంగును అలమరిచిన జింక్, రాగి, వెండి రేకుల మిశ్రమం
2) నల్ల రంగును అలమరిచిన కంచు, జింక్, బంగారు రేకుల మిశ్రమం
3) నల్ల రంగును అలమరిచిన జింక్, ఇత్తడి, వెండి రేకుల మిశ్రమం
4) నల్ల రంగును అలమరిచిన కంచు, రాగి, బంగారు రేకుల మిశ్రమం

42. బతుకమ్మ పండుగ 9 రోజులు జరుపుకొంటారు. రోజుకొక ప్రత్యేక పేరు ఉంది. చివరి 4 రోజుల పేర్లను క్రమపద్ధతిలో అమర్చండి.
ఎ. వేపకాయ బతుకమ్మ
బి. సద్దుల బతుకమ్మ
సి. అలిగిన బతుకమ్మ
డి. వెన్నముద్దల బతుకమ్మ
1) సి, ఎ, డి, బి 2) డి, ఎ, బి, సి
3) బి, ఎ, డి, సి 4) సి, డి, బి, ఎ

43. కింది కళాకారులను, వారి కళారూపాలతో జతపరచండి.
ఎ. ఎల్లమ్మ 1. ఒగ్గు కథ
బి. చుక్కా సత్తయ్య 2. చిందు భాగవతం
సి. కాపు రాజయ్య 3. శిల్పకళ
డి. ఎక్కా యాదగిరి రావు 4. చిత్రలేఖనం
1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–3, బి–2, సి–1, డి–4
3) ఎ–2, బి–1, సి–4, డి–3
4) ఎ–1, బి–2, సి–3, డి–4

44. కింది ప్రాంతాలను వాటి ప్రాముఖ్యతలను జతపరచండి.
1. ఉగాన్ ఎ. చేనేత
2. గద్వాల బి. చిత్రకళ
3. పెంబర్తి సి. డోక్రాలోహ కళలు
4. నిర్మల్ డి. ఇత్తడి వస్తు కళలు
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–2, బి–3, సి–4, డి–1
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–3, బి–1, సి–4, డి–2

45. కింది వాటిలో తెలంగాణ ప్రాంత ప్రసిద్ధి జాతరలు, అవి జరిగే జిల్లాలను జతపరచండి.
ఎ. సింగరాయ కొండ జాతర 1. కరీంనగర్ జిల్లా
బి. ఏడుపాయల జాతర 2. ఆదిలాబాద్ జిల్లా
సి. కురుమూర్తి జాతర 3. మహబూబ్‌నగర్ జిల్లా
డి. నాగోబా జాతర 4. మెదక్ జిల్లా
1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–1, బి–4, సి–3, డి–2
3) ఎ–2, బి–3, సి–1, డి–4
4) ఎ–1, బి–2